# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 69 | వరంగల్ | మంగళవారం, 25 నవంబర్ 2025 | పేజీలు : 02





నేడు రుణాల పంపిణీ | 2

## మహిళల కబడ్డీ ప్రపంచకప్ విజేతగా భారత్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మహిళల కబడ్డీ ప్రపంచకప్‌లో భారత జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఫైనల్‌లో చైనీస్ తైపీ జట్టుపై అద్భుత విజయం సాధించి, ప్రపంచకప్ విజేతగా నిలిచింది. భారత్ 35 - 28 ఆదిత్యంతో చైనీస్ తైపీ పై విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో చైనీస్ తైపీ జట్టు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, భారత జట్టు తమ అద్భుతమైన ఆటతీరుతో 7 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి కబడ్డీ ప్రపంచకప్‌ను గెలుచుకుని రికార్డు సృష్టించింది.








# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ

**పాలకుర్తి వాణి, జనగామ :**
25, 26 న బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఏకకాలంలో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రకటించారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవ రాజన్, ఇతర అధికారులతో సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. వడ్డీ లేని రుణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు.




కమ్యూనిస్టులను గెలిపిస్తేనే

# గ్రామాల అభివృద్ధి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రపంచ మానవాళి అభివృద్ధికి, ఆర్థిక సమానత్వం కావాలంటే కమ్యూనిస్టులు తోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి అన్నారు.సోమవారం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం అధ్యక్షత వహించగా,కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారన్నారు. విద్య, వైద్యం ,ఉపాధి పేద ప్రజల ఇంటి స్థలాలు , ఇళ్ల పట్టాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలో నిర్లక్ష్య వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్ పాల్గొన్నారు.



# నూతన వధువును ఆశీర్వదించిన ఏఎంసీ చైర్మన్

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామానికి చెందిన అనమల్ల యాకుబ్,నాగలక్ష్మి దంపతుల కుమార్తె వివాహ మహోత్సవా నికి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మేరుగు మల్లేశం గౌడ్, చర్లపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమాన్ల నరేందర్ రెడ్డి,ఎక్కటి నాగిరెడ్డి,జినుగా రవీందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్,చిట్టి మల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్,గుడెల్లి శేఖర్, యనమల శ్రీనివాస్, యనమల ఏకాంబరం, దంతజు రవి, యనమల కేశ, యనమల అర్జ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నేడు తీన్మార్ మల్లన్న సభ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నెల 25న మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో శివం గార్డెన్ లో జరగబోయే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి సింగారపు రవీందర్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలుకాని మహేందర్ యాదవ్ కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బహుజన రాజ్యాధికారం కోసం బీసీలను ఏకం చేయడం కోసం తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నీ బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆదరించాలని, రాజ్యాధికారం దిశగా మనమందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేస్తూ, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలకు, రాజ్యాధికారం కేవలం తీన్మార్ మల్లన్న ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.

# ఘాట్ రోడ్డు పై రేకుల షెడ్డు నిర్మాణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఘాట్ రోడ్ మార్గంలో భక్తుల సౌకర్యార్థం స్వామి భక్తులు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మహబూబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన వంగ.సోమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘాట్ రోడ్డు మార్గంలో ప్రయాణించే భక్తులకు ఎండాకాలం, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా ఘాట్ రోడ్ మార్గంలో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో రేకులతో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఓంప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండలంలోని బొమ్మకల్, ఆర్కె తండ, పోచంపల్లి, పడమటితండ, జయరాం తండ పంచాయతీ పరిధిలలో సోమవారం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించాను. మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రోజు నుండి ఎగవేతలు షరతులు తప్ప వచ్చింది ఏమీలేదనీ, అన్ని రంగాలలో విఫలం అయిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, గ్రామ ఇన్చార్జిలు వేముల రఘు, రాసాల సమ్మయ్య, మహంకాల దయాకర్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్, ఆంగోతు సీతా నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి తహసిల్దార్‌గా సరస్వతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి తహసిల్దారుగా సూత్రం సరస్వతిని నియమించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేసిన సరస్వతిని పాలకుర్తి తహసీల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ఉత్తర్వులు జారీ. పాలకుర్తి తహసీల్దారుగా పనిచేసిన శ్రీధర్ కలెక్టర్ కార్యాలయానికి సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు.



# టెట్‌కు నెల 29 వరకు గడువు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** టెట్‌కు 1,26,085 దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఈ నెల 29 వరకు గడువును పొడిగించారు. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2026) కోసం అభ్యర్థుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఇప్పటివరకు 1,26,085 దరఖాస్తులు అందాయని టెట్ చైర్మన్ నవీన్ నికోలస్ తెలిపారు. పేపర్1కు 46,954, పేపర్2కు 79,131 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు గడువు ఈ నెల 29 వరకు ఉంది. పరీక్షలు జనవరి 3 నుండి 31 వరకు జరగనున్నాయి. అభ్యర్థులు తమ దరఖాస్తులలో తప్పులను నవంబర్ 25 నుండి డిసెంబర్ 1 వరకు సవరించుకోవచ్చు. సవరణల కోసం schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

# నేడు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఈనెల 25న పాలకుర్తి మండల కేంద్రంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనున్నారు. పాలకుర్తి మహిళ సమైక్య భవనంలో వడ్డీలేని ఋణాలు మహిళ సంఘాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేయనున్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341